## నాల్గవ పాఠం
## తౌహీదె అస్మా వ సిఫాత్ 2/2

## الدرس الرابع
## توحيد الأسماء والصفات٢/ ٢

### తౌహీద్ లోని మూడో రకం

**(3) తౌహీదె అస్మా వ సిఫాత్** లో

**ఉత్తమ గుణాల ఉదాహరణ:** అల్లాహ్ ఆదేశం:

﴿وَقَالَتِ الْيَهُودُ يَدُ اللهِ مَغْلُولَةٌ غُلَّتْ أَيْدِيهِمْ وَلُعِنُوا بِمَا قَالُوا بَلْ يَدَاهُ مَبْسُوطَتَانِ يُنْفِقُ كَيْفَ يَشَاءُ﴾ [المائدة:٦٤]

**{యూదులు 'అల్లాహ్ చేతులు కట్టుబడినవి' అని పలుకు చున్నారు. వారి చేతులే కట్టుబడుగాకా! వారు పలికిన దానికి బదులుగా వారికి శాపమున్నది. అల్లాహ్ చేతులు విచ్చలవిడిగా ఉన్నవి. తాను కోరునట్లు వినియోగ పరుచుచున్నాడు}.** (మాఇద 5: 64).

అల్లాహ్, తనకు రెండు చేతులున్నాని, అవి విచ్చలవిడిగా ఉన్నాయని తెలిపాడు. అంటే ఆయన వాటి ద్వారా తనిష్టానుసారం అనుగ్రహాలు నొసంగుతూ ఉంటాడు. అయితే అల్లాహ్ కు రెండు చేతులున్నాయని, వాటి ద్వారా అనుగ్రహాలు నొసంగుతాడని విశ్వసించడం మనపై విధిగా ఉంది. ఆ చేతులు ఇలా ఉంటాయని, అలా ఉంటాయని మనసులో ఊహించే, లేదా నోటితో పలికే ప్రయత్నం కూడా చేయకూడదు. వాటిని మానవుల చేతులతో పోల్చకూడదు. ఎందుకనగా అల్లాహ్ సూరె షూరాలో ఇలా ఆదేశించాడు:

﴿لَيْسَ كَمِثْلِهِ شَيْءٌ وَهُوَ السَّمِيعُ الْبَصِيرُ﴾ [الشُّورى:١١]

**{ఆయనకు పోలినది ఏదిలేదు. మరియు ఆయన వినువాడు, చూచువాడు}.** (షూరా 42:11)

**ఈ తౌహీద్ యొక్క సారాంశమేమిటంటే:** అల్లాహ్ తన కొరకు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ కొరకు ఏ ఏ నామ గుణాలను తెలిపారో వాటిని అల్లాహ్ కు తగినరీతిలో నమ్మాలి. వేటికి అల్లాహ్ అతీతుడని అల్లాహ్, ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారో వాటి నుండి అల్లాహ్ ను అతీతునిగా నమ్మాలి. అయితే వాటిని తారుమారు చేయకుండా, ఇతరులతో పోల్చకుండా, నిరాకారునిగా భావించ కుండా నమ్మాలి.